నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

గురువారం 5 అక్టోబర్ 2023 THURSDAY, OCTOBER 5, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు : 16 PAGES




# ఓటరు జాబితా రెడీ

- ప్రకటించిన జిల్లాల కలెక్టర్లు
- వెల్లడించిన అధికారులు
- నియోజకవర్గాలవారీగా వివరాలు

IV

వరంగల్ పశ్చిమ : 2,77,125 మంది ఓటర్లు

వరంగల్ తూర్పు : 2,46,282

వర్ధన్నపేట : 2,60,555

పరకాల : 2,17,054

నర్సంపేట : 2,26,617 మంది ఓటర్లు

అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా సిద్ధమైంది. జిల్లా ఎన్నికల అధికారుల హోదాలో కలెక్టర్లు బుధవారం తుది జాబితాను వెల్లడించగా శాసనసభ నియోజకవర్గాలవారీగా మొత్తం ఓటర్లు, మహిళలు, పురుషులు, థర్డ్ జెండర్ ఓట్ల వివరాలు ఉన్నాయి. మండలాలు, గ్రామాలు, పోలింగ్ కేంద్రాల వారీగానూ ఈ వివరాలను పొందుపరచగా, ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన బాబితాతో పోలిస్తే సగటున ప్రతి నియోజకవర్గంలో 2 నుంచి 5 శాతం దాకా ఓటర్లు పెరిగారు. తుది జాబితా విడుదల కావడంతో ఎన్నికల ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

- వరంగల్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



పర్వతగిరి : ఏనుగల్లులో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, పక్కన ఎమ్మెల్యే అరూరి రమేశ్

# మన గ్రామాలు దేశానికే ఆదర్శం

## పల్లెప్రగతితో మారిన రూపురేఖలు

- సీఎం కేసీఆర్ నాయకత్వంలో అద్భుతంగా తెలంగాణ పునర్నిర్మాణం
- అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిపారు
- అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి
- సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- రూ.12.65 కోట్లతో పర్వతగిరి మండలంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ

12

మన గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తో కలిసి రూ. 12.65 కోట్లతో పర్వతగిరి మండలంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'పల్లెప్రగతి'తో గ్రామాల రూపురేఖలు మారాయని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పునర్నిర్మాణం అద్భుతంగా జరుగుతున్నదని వివరించారు. అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిపారని, ఇక్కడ పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే అరూరి మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కారు ధ్యేయమని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తర్వాత జరిగిన అభివృద్ధి మన కళ్ల ముందు కనిపిస్తోందని పేర్కొన్నారు.

- పర్వతగిరి, అక్టోబర్ 4



మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఉప సర్పంచ్ రేణుక-యాకయ్య దంపతులు

## ప్రతిపక్షాలను ప్రజలు విశ్వసించరు

- అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలి : మంత్రి ఎర్రబెల్లి
- బీఆర్ఎస్‌లో చేరిన ఉప సర్పంచ్ కందుకూరి రేణుక-యాకయ్య దంపతులతో పాటు పలువురు కార్యకర్తలు

12



అక్కన్నపేటలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి, పక్కన ఎమ్మెల్యే వొడితెల

## కేసీఆరే మూడోసారి ముఖ్యమంత్రి

- గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీశ్‌ను మళ్లీ గెలిపించాలి : మంత్రి సత్యవతి
- ప్రతి తండాకు మౌలిక సదుపాయాలు : ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

2



మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం, పక్కన ఎమ్మెల్సీ బస్వరాజు, ఎమ్మెల్యే చల్లా

## బీజేపీది చిల్లర రాజకీయం

- 6న నగరానికి మంత్రి కేటీఆర్
- రూ.900 కోట్లతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ సారయ్య

12



రుద్రమాంబనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్

## రూ. 4100 కోట్లతో అభివృద్ధి

- 'తూర్పు'లో ప్రధాన రహదారుల నిర్మాణం పూర్తి
- రేపు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సంక్షేమ ఫలాల పంపిణీ
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

3

## నెరవేరనున్న దశాబ్దాల కల

- రెండు మండలాలను కలుపుతూ మూడు వారధుల నిర్మాణం
- రూ. 32.78 కోట్లతో మున్నేరు వాగుపై మూడు బ్రిడ్జిలు, చెక్‌డ్యాంలు
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



రంగాపురం శివారులో చెక్‌డ్యాం, బ్రిడ్జికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, పక్కన జడ్పీ చైర్మన్ పాగాల సంపత్

## ప్రధాని మోదీవి దిగజారుడు మాటలు

- నిజామాబాద్ సభలో వ్యాఖ్యలు సిగ్గుచేటు
- స్థాయి, హోదా మరచి మాట్లాడడం తగదు
- ప్రధానిగా తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి : ఎమ్మెల్సీ కడియం

10